Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 199 | Wednesday : 16.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :199 | బుధవారం 16 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4



## ఏదో ఒకటి చేయాల్సిందే

- సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం
- సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోంది
- యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారు



### ఆమెది ఆత్మహత్య కాదు..
## భాజపా వ్యవస్థ చేసిన హత్య

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైంది
- 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది

## కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత
# సహకారం అందించాలి

- కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ
- రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించిన బాబు
- ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు
- వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నాం
- గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 40 నిమిషాలపాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా - మిగతా3లో



## సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు

- కేంద్రానికి తెలంగాణ లేఖ.. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం
- బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవు
- చట్టాలు, ట్రిబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తవన
- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితం
- ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుంది

## జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది



- ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయి
- 2020లో నేషనల్ హెల్త్ అర్బన్ 15వ ఫైనాన్స్ కమిషన్ కింద 520 యూపీహెచ్సీలు మంజూరు
- ప్రస్తుత యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించాం
- విశాఖకి 48 యూపీహెచ్ఎల్‌లు మంజూరయ్యాయి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

సీఎం చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ఏపీలో వైద్యరంగంలో సంస్కరణలు తెచ్చామని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉద్ఘాటించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని చెప్పుకొచ్చారు. ఇవాళ(మంగళవారం) విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్‌లోని ఏకడమిక్ - మిగతా3లో



## భూమిపైకి శుభాంశు శుక్లా

- అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు..
- వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు
- ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్



- రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు
- బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరిక

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు షాక్ తగిలింది. రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.క్షమాపణలు చెప్పని - మిగతా3లో



## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..

- 'పహల్గామ్'పై సంచలన నివేదిక
- పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగింది
- పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర



## దూకుడు పెంచిన
# బీజేపీ

- స్థానిక సంస్థల ఎన్నికలపై వర్క్ షాపు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచేలా వ్యూహ రచన
- ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ముగ్గురు ప్రధాన కార్యదర్శులతో కమిటీ ప్రకటించే అవకాశం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్:**

స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ దూకుడ పెంచింది. ఈ మేరకు ఘట్‌కేసర్ సమీపంలోని పీపీఆర్ కన్వెన్షన్‌లో వర్క్ షాపు నిర్వహించింది. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వర్క్‌షాపుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పదాధికారులు, జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచేలా వ్యూహ రచన చేస్తున్నారు. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ముగ్గురు ప్రధాన కార్యదర్శులతో కమిటీ ప్రకటించే అవకాశం ఉంది.

# గ్రామీణ స్థాయిలో బీజేపీ బలోపేతం





**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై15:**
జిల్లాఎన్నికల అధికారిసమక్షంలో మండల కమిటీ ఎంపిక శక్తి కేంద్రాలనియమాకం ప్రస్తుత మాజీ మండల అధ్యక్షులు కేంద్ర, రాష్ట్ర,కూటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం: జిల్లా ప్రధానకార్యదర్శి బీడీ బాలాజీ.బీజేపీ మండల అధ్యక్షుడు కే.ఢిల్లీ ప్రకాష్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ లోని ఓప్రయివేట్ కల్యాణ మండపంలో మండల బీజేపీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు తిరుపతి జిల్లాబీజేపీ ప్రధాన కార్యదర్శి బిడి బాలాజి ముఖ్యఅతిథిగా హాజరైయారు మండలకమిటీ పూర్తిస్థాయిలో నియామకం, శక్తి కేంద్ర ప్రముఖ్‌ల నియామకం, ఏర్పాటు,గ్రామీణ స్థాయిలో బీజేపీ బలోపేతం, కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించడం, జిల్లా, రాష్ట్ర స్థాయి భాద్యతల గురించి అవగాహన తదితర విషయాలపై చర్చించారు. అనంతరం కొత్తగా నియమించబడిన మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను నియమించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా, బిగువ నాగేశ్వరరావు, బుగ్గల సుబ్రహ్మణ్యం, పి గోపి, బి. జై శంకర్, వై దేవయప్ప, వి పద్మావతి, ప్రధాన కార్యదర్శులు, వేలూరు సూర్య నారాయణ, బి సూర్య, కార్యదర్శులు, వి మునిబాబు, ఈ హరిబాబు, కె అజయ్ కుమార్, డాక్టర్ గుత్తిభాగ్యలక్ష్మి, కే నందిని, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా, సల్ల రవి, టి బాలాజీ, కే దయాకర్, ఎస్ గోపి, జై జ్ఞాన ప్రసాద్, బి సుబ్రహ్మణ్యం, ఎస్ చంగ ల్రాయం, సి మునస్వామి,ఈ చిన్న, వి పురుషోత్తం, వీరిని, మండల ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికల అధికారి బీడీ బాలాజీ సమక్షంలో వీరిని మండల కమిటీలో నియమించడం జరిగింది, తదినంతర మైన మాట్లాడుతూబీజేపీ అంటే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, సమర్ధత కలిగి, శక్తి వంతమైన నాయకులుగా తయారుకావా లని సూచించారు.ఓ చేత్తో బీజేపీ జెండా, మరో చేత్తో ఎన్‌డిఏ కూటమి ఎజెండాను ప్రజలకు తెలియజేద్దాం అన్నారు. స్థానిక బీజేపీ శ్రేణినాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ముఖ్యమైన సూచనలు, సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి సిద్దులయ్య, వరదయ్యపాలెం మండలంమాజీ అధ్యక్షులు వేలూరు పురుషోత్తం,జిల్లాఎగ్జి క్యూటివ్ మెంబర్ కెబి గురుదేవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఉచ్చూరు, భాస్కర్ రెడ్డి, డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అన్వేష్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి వాసురెడ్డి, బీజేపీ నాయకులు ఆర్ మురళీ, బి.మధు సూదన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏసు, ఎస్సీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ అంకయ్య,ఎం ఎస్ మూర్తి, ఎం.జయంతి కుమార్, మద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మామ మృతికి కారకురాలైన కోడలికి రిమాండ్



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 15:**
మామ పై దాడి చేసి అతని మృతికి కారకురాలైన కోడలిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయనకథనం మేరకు...చౌడే పల్లిమండలం ఎ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లికి చెందిన చిన్న రెడ్డప్పను అతని సొంత కుమారుడు మనోహర్ రెడ్డి మార్చి 30న దాడిచేసి గాయ పరిచాడు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్చి31న మనోహర్ రెడ్డి అతని భార్య సరస్వతమ్మలపై కేసు నమోదు చేశారు. అయితే చికిత్స పొందుతున్న చిన్నపరెడ్డి ఏప్రిల్ 9న డిశ్చార్జ్ అయ్యి గ్రామానికి చేరు కున్నాడు కుమారుడు కోడలు తనను కొట్టారన్న మనస్తాపంతో ఏప్రిల్ 21న మృతిచెందాడు, ఈ మేరకు కేసునమోదు చేసి ఉన్న మృతుడి కుమారుడు మనోహర్ రెడ్డిని ఇప్పటికే రిమాండ్‌కు తరలించారు.ఈ నెల 15న కోడలు సరస్వతమ్మను అరెస్ట్ చేసి పుంగనూరు కోర్టులో హాజ రుపరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ఆషాడ మాసం అమ్మవారికి సారే ఆహ్వానం.



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 15:**
అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిఆవరణలో వెలిసిన శ్రీ రౌద్రాల అంకాలమ్మ తల్లి వారికి ఆషాఢ మాసం సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ తరుపున సారె సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లామహిళా సహ కన్వీనర్ మద్యాల సత్యకుమారి, మండల మహిళా కన్వీనర్ కరమల చంగమ్మ, మహిళా సహ కన్వీనర్ కరమల రమాదేవి, సమరసత సేవ ఫౌండేషన్ ద్వారా బాపూజీ నగర్‌లో (టిటిడి సహకారంతో) నిర్మించిన శ్రీసీత రామాలయ ధర్మకర్త, చంద్రమ్మ, సమరసత సేవా ఫౌండేషన్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## జోరుగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై15:**
శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేంకు శ్రీకాళహస్తి నియోజ కవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేంకు తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజానాయుడు ఆధ్వర్యంలో యూనిట్ ఇన్చార్జి మోహన్ అధ్యక్షతన శివనాథ్‌పాలెం ఎస్టికాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి గవర్నమెంట్ తెచ్చిన కొత్త నూతన విధానాలను, పాలసీలను గురించి ప్రజలకు తెలియజేస్తూ, ప్రజల నుంచి వారి యొక్క సమస్యలను కూడా తెలుసుకుంటూ, పరిష్కారం చేపట్టే దిశగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, మధు, వెంకట్రామయ్య, సుప్రియ, మనోహర్, ఆర్ముగం, కో కన్వీనర్ మధు, తెలుగు దేశంపార్టీ మండల నాయకులు లెక్కల మురళి నాయుడు, రామానాయుడు, అడ్వకేట్ కమల్, ఎస్సీ సెల్ నాయకులు భాస్కర్, కనపర్తి శంకర్ నాయుడు, గున్నయ్య, బోనుపల్లి రాజేంద్ర, బాలాజీరెడ్డి, ప్రతాప్, శివకుమార్‌రెడ్డి, ఖాదర్, వెంకటయ్య, సచివాలయం సిబ్బంది, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొనడం జరిగింది.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి విజయ్ కుమార్



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 15:**
శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30వ వార్డ్ నందు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బొద్దుల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలందరూ ఏ సమస్యలున్న మా దృష్టికి తీసుకొస్తే మేము ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అప్పుల ఊబిలో కూరుకు పోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, వార్డ్ ఇంచార్జ్ దేవి మోహన్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కాసరం రమేష్, సిద్దులయ్య, దొరబాబు, భాస్కర్ గౌడ్, ఆర్ముగం, రాకేష్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## రెండో విడతగా 130 గోకులం షెడ్లు మంజూరు
## ఎంపీడీవో ఏపీఆర్ కుమార్



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై15:**
కుప్పం నియోజకవర్గం అబకలదొడ్డి గ్రామం దామల చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులు ఎంపీడీవో మంగళవారం తనిఖీ చేశారు. కొలతల మేరకు పనులు చేసి రోజుకు 300 రూపాయలు గిట్టుబాటు అయ్యే విధంగా పనులు కల్పించాలని క్షేత్ర సాయకులను ఆదేశించారు వర్షాకాలంలో మీరు నిలువ ఉండేలా పనులు చేయాలి అని సూచించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం మండలానికి 130 గోకులం షెడ్లు రెండో విడతగా మంజూరు అయినది, వీటి విలువ సుమారు 3.00 కోట్లు రూపాయలు. పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు మొదట విడతలో 126 గోకులం షెడ్లు మంజూరు కాబడి నిర్మాణం పూర్తి అయినవాటికి ఇప్పటి వరకు 1.10 కోట్లు రూపాయలు చెల్లించడం జరిగింది. ఇంకనూ1.76 కోట్లు చెల్లించవలసి ఉన్నది. ఈ నగదును వెంటనే చెల్లిస్తామని తెలిపారు. పాడిరైతులకోసం ముఖ్యమంత్రి కల్పిస్తున్న, ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు.

## చేనేతకు చంద్రబాబు చేయూత
## డా.యం.ఉమేష్ రావు,



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 15:**
శ్రీకాళహస్తి భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి,స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచిన చేనేతరంగానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేయూత అందించి ఆదుకుంటోందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్‌రావు పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో అహింసాయుత ఉద్యమానికి నాంది పలికిన చేనేత రంగం యొక్క ఔన్నత్యాన్ని గౌరవించి, సాంప్రదాయిక చేనేత పరిశ్రమకు అండగా నిలుస్తున్న ఎన్డీయే కూటమిప్రభుత్వాని కి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ , స్థానిక శాసనసభ్యులు బొజ్జలసుధీర్ పద్మశాలిపేటలోని పలువురు నేతన్నలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 7వ తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నారని,ఈ పథ కంలో చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్లూమ్ మగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితం అని తెలిపారు.చేనేత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన మద్దతును అందించి, అండగా నిలవాలనే ఉద్దేశంతో గతంలో టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన థ్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని ఆగష్టు మొదటివారంలో పునరుద్దరిం చనున్నట్లు తెలిపారు.చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న లక్షలాది చేనేత కార్మికులకు బహుళ ప్రయోజనక రంగా ఉండే త్రిఫ్ట్ పథకానికి సంబంధించి న నిధులను జాతీయ చేనేత దినోత్సవంనాడు విడుదల చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముని రాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకుడు రామచంద్రయ్య, సయ్యద్ చాంద్‌బాషా, జాఫర్, ఈశ్వరయ్య, చలమయ్య, కుమారస్వామి, మునిరాఘవులు, రాజయ్య, రమణయ్య, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన ర్యాలీ

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 15:**
శ్రీకాళహస్తి హైకోర్టు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి కోర్ట్ ఆవరణలో న్యాయవాదులకు 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం జడ్జి ఆదేశాల మేరకు ఆవరణలో అవగాహన స్టాల్ ఏర్పాటు చేశాడు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో దేశం కోసం మధ్యవర్తిత్వం అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వానికి అర్హమైన అంశాలలో వివాహ వివాదాలు, ప్రమాద క్లెయిమ్‌లు, గృహ హింస, చెక్ బౌన్స్ కేసులు, వాణిజ్య వివాదాలు, సర్వీస్ విషయాలు, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రుణ రికవరీ కేసులు, విభజన మరియు తొలగింపు కేసులు, భూసేకరణ విషయాలు ఉన్నాయి అని అన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం అనే పేరుతో దేశవ్యాప్తంగా మధ్యవర్తిత్వ ప్రచారం జరుగుతోంది, ఇది పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి సామరస్యపూర్వక పరిష్కారాల ద్వారా జరుగుతోంది. జాతీయ న్యాయ సేవల అథారిటీ సుప్రీంకోర్టు యొక్క మధ్యవర్తిత్వం, సయోధ్య ప్రాజెక్ట్ కమిటీ నేతృత్వంలోని ఈ ప్రచారం, వ్యాజ్యానికి ప్రత్యామ్నాయంగా మధ్యవర్తిత్వాన్ని ఎంచుకునేలా పార్టీలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారం అన్ని తాలూకా, జిల్లా, హైకోర్టులలో తగిన కేసులను గుర్తించడం పరిష్కారం కోసం మధ్యవర్తిత్వ కేంద్రాలకు పంపడంపై దృష్టి పెడుతుంది. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పైడి.భాస్కర్ నాయుడు ఆకస్మిక మృతి
## నివాళులర్పించిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 15:**
వెదురుకుప్పంమండలం గొడుగుచింత మాజీ సర్పంచ్ టిడిపి మండల మాజీ ఉపాధ్యక్షులు పైడి. భాస్కర్ నాయుడు మంగళవారం రోజు ఉదయం 3 గంటలకు ఆకస్మిక మృతి చెందారు. గొడుగుచింత గ్రామంలో భాస్కర్ నాయుడు మృతి దేహానికి నివాళులర్పిస్తున్న వెదురుకుప్పం టిడిపి మాజీ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రావెళ్ల.దేవావరాజుల నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ద్రౌపతి ఆలయ ధర్మకర్త వెంకటరామిరెడ్డి, సోక్రటీస్ స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బి.యం. రవి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు వరప్రసాద్, చిరంజీవి నాయుడు, మనోహర్ నాయుడు, నవీన్ నాయుడు, వర్మ, వెంకటాద్రి నాయుడు, హనుమంతు నాయుడు, మోహన్, వెంకటేష్ నాయుడు, జగన్నధం, జనసేన ముని దతితరులు నివాళి అర్పించిరు.

## కుప్పం కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో కార్యకర్తల సమావేశం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 15:**
కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆవుల గోపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికారప్రతినిధిశివశంకర్ ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సమా వేశంలో పార్టీ సంస్థాగతంగా బలపడడం కోసం తీసుకో వాల్సినటువంటి నిర్ణయా లపైనే చర్చించడం జరిగింది. కుప్పం నుండి జిల్లా కమిటీకి ముగ్గురికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నలగం పలికి చెందిన జయప్రకాష్, ఆవులను చెన్నకేశవ నడింపల్లి తిమ్మప్పలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల అధ్యక్షులు మునుస్వామి నంజప్ప సుబ్రహ్మణ్యం, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు నిజాం రామకుప్పం మండల సీనియర్ నాయకులు రోహినప్ప, ఆ ఆర్ వెంకటేశు, ఓబీసీ చైర్మన్ నాగరాజు ఆచారి, సీనియర్ నాయకులు సుందర్ మూర్తి, ఇర్ఫాన్, ఎస్సీ సెల్ నాగరాజు, వివిధ విభాగాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు క్రమంలో టిడిపి నాయకులు

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 15:**



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు సూచనల మేరకు కుప్పం నియోజకవర్గ 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, కో ఇన్చార్జి తిరుమగళ్ ఆధ్వర్యంలో కుప్పం పట్టణం కొత్తపేట 13వ వార్డు, 175, 176 బూతుల పరిధిలో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో 13వ వార్డు పార్టీ అధ్యక్షులు లోకేష్, బూత్ ఇంచార్జ్ మోహన్, కృష్ణంరాజు, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు ఆర్ముగం పాల్గొని సమస్యలపై ఆరా తీస్తూ... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

# సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు




**హైదరాబాద్/న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల్లో నీటి వివాదం కొత్త మలుపు తిరిగింది. బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం షాకిచ్చింది. ఈ ప్రాజెక్టుపై చర్చకు ససేమీరా చెబుతూ కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ఓ లేఖ రాసింది. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో రేపు(జూలై 16, 2025) అత్యున్నత స్థాయి సమావేశం జరగాల్సి ఉంది. ఇందులో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనాల్సి ఉంది. ఇందులో గోదావరి–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, పర్యావరణ అనుమతులు, జల వివాదాలు ప్రధాన అంశాలు చర్చిస్తారనే ప్రచారం తెర మీదకు వచ్చింది. ఈ క్రమంలో..

గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే రేపటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న (బుధవారం) సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదా వేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి–బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది.

ఇప్పటివరకు బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవు. బీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, ఈఏసీలు సైతం అభ్యంతరాలు తెలిపాయి. చట్టాలను, ట్రిబ్యునల్ తీర్పును ఉల్లంఘించే బనకచర్లపై రేపటి సమావేశంలో చర్చించాల్సిన అవసరం లేదు. ఇతర అంశాలపై చర్చి?స్తేనే మీటింగ్‌కు వస్తామని తెలంగాణ ప్రభుత్వం లేఖ ద్వారా కేంద్రానికి స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల నడుమ బనకచర్ల ప్రాజెక్టు వివాదాస్పందంగా మారింది తెలిసిందే. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనను తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో రేపటి చర్చలు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారానికి కీలకంగా మారే అవకాశం ఉందని అంతా భావించారు. అయితే తెలంగాణ ప్రభుత్వ తాజా లేఖతో జరగబోయే పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

**తెలంగాణ అభ్యంతరాలు**

ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టానికి విరుద్ధమని వాదన

గోదావరి ట్రైబ్యునల్ కేటాయింపులకు వ్యతిరేకంగా ఉందని అభిప్రాయం

నాగార్జునసాగర్ వాడకాన్ని తప్పుబడుతూ, పర్యావరణ నష్టం గురించి ఆందోళన

**ఏపీ వాదనలు**

వర్షాకాలంలో సముద్రంలో కలిసిపోతున్న వరద జలాలను వినియోగించాలన్న ఉద్దేశం

రూ.80,000 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు ప్రతిపాదన

3 దశల్లో నిర్మాణం: పోలవరం ? బొల్లపల్లి ? బనకచర్ల


ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల ప్రతిపాదనలను కేంద్రం వెనక్కి పంపించివేసింది. ఈ ప్రాజెక్టుపై పర్యావరణ నిపుణుల కమిటీ అభ్యంతరాలు వ్యక్తం చేసిందని తెలిపింది. ఈ క్రమంలోనే గోదావరి వరద జలాల లభ్యతపై అధ్యయనం చేయాలని ఏపీ ప్రభుత్వానికి సూచించింది.

## సొంత జిల్లాకు మంత్రి దూరం

# పాపం ..వివేక్

అదిలాబాద్

రాష్ట్ర మంత్రి అంటే రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లిరావచ్చు.. కానీ, ఓ మంత్రి మాత్రం తన సొంత పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో మాత్రం కాలు పెట్టలేకపోతున్నారు. కాదు.. కాదు.. కాలు పెట్టనివ్వడం లేదు. మంత్రి మా నియోజకవర్గంలోకి రావొద్దంటూ సొంత పార్టీ నేతలే హెచ్చరించడంతో మంత్రి అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇటీవలే కొత్తగా మంత్రి వర్గంలోకి వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్‌స్వామికి సొంత పార్టీ కాంగ్రెస్‌లో, పైగా సొంత జిల్లాలోనే తలనొప్పులు తప్పడం లేదు. ఎన్నికల వరకు వేరే పార్టీలో ఉన్న వివేక్ వెంకట్ స్వామి ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయన వచ్చీ రావడంతోనే తనకు, తన అన్న వినోద్ కు టిక్కెట్టు సాధించుకున్నారు. అంతేకాకుండా, తన కొడుకు వంశీకి సైతం పెద్దపల్లి ఎంపీ టిక్కెట్టు సాధించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీలుగా తండ్రీకొడుకు గెలుపొందారు. ఇదంతా ఒక్కెత్తు కాగా, మరో బంపర్ ఆఫర్ కొట్టేశారు. కొద్ది రోజుల కిందట జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మంత్రి కూడా అయ్యారు. అయితే, ఇన్ని రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఆశపెట్టుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావ్ అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తాను ఎన్నో ఏండ్లుగా పార్టీని పట్టుకుని ఉంటున్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సైతం ఆయన పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నానని, తనపై ఎన్నో కేసులు కూడా నమోదు అయినా, వాటన్నింటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేశానని ప్రేంసాగర్ రావ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ లో నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను సైతం విజయవంతం చేయడంలో ప్రేమ్ సాగర్ రావ్ కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ అధిష్టానం ఏం ఆలోచించిదో ఏమో కానీ... ప్రేమ్ సాగర్ రావ్ ను కాదని వివేక్ కు మంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో అటు ప్రేం సాగర్ రావ్, ఆయన అనుచరవర్గం ఇప్పుడు వివేక్ అంటే మండి పడుతున్నారు. తాము ఎన్నో ఏండ్లుగా కష్టపడి పార్టీని కాపాడుకుంటూ వస్తే కేసులకు భయపడకుండా, ఒత్తిళ్లకు తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వివేక్ ను మంత్రి చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి మంత్రి పదవి గురించి నిలదీశారు. పార్టీ కోసం కష్టపడ్డది తామైతే ఫలితం దక్కింది మరొకరికి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు చీఫ్ విప్ పదవి ఇవ్వాలని అధిష్టానం భావించింది కానీ ఆ ఆఫర్ ను ప్రేమ్ సాగర్ రావ్ తిరస్కరించారు. తనకు మంత్రి పదవి తప్ప వేరే ఏం వద్దంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. దీంతో తెలంగాణ



ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆయనను కలిసి బుజ్జగించి.. మరో మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ తమ నేతకు అన్యాయం చేసిందని ఆగ్రహంతో ఉన్న ప్రేమ్ సాగర్ రావ్ అనుచరులు తమ నేతకు దక్కాల్సిన మంత్రి పదవి గద్దలా తన్నుకుపోయిన గడ్డం వివేక్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో తన కొడుకు వంశీకృష్ణను గెలిపిస్తే ప్రేంసాగర్ రావ్ మంత్రి పదవికి తాను అడ్డురానని చెప్పిన వివేక్.. తీరా మంత్రి కావడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రేంసాగర్ రావ్ ఆయన అనుచరవర్గం తమ నియోజకవర్గంలో అడ్డుపెట్టొద్దని ఏకంగా మంత్రి వివేక్ కే అల్టిమేటం జారీ చేశారు. ఒకవేళ మంత్రి మంచిర్యాల వస్తే గొడవలు తప్పవని, ఆయనను మంచిర్యాల అడుగుపెట్టనీయమని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ సైతం నా నియోజకవర్గంలో నేనే రాజు.. నేనే మంత్రి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారికి న్యాయం చేసేలా తాను ముందుంటానన్నారు. దీంతో మంత్రి వివేక్ సైతం ఆయన నియోజకవర్గంలో ఎందుకైనా మంచిదని, ఆ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాలలో అడుగుపెట్టకుండా మంత్రి వివేక్ సైతం జాగ్రత్త పడుతున్నారు. మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు సైతం ఇందారం మీదుగా చెన్నూరు నుంచి అటు వైపుగా మందమర్రి వెళ్లిన మంత్రి మంచిర్యాలలో తన నివాసానికి వెళ్ళి హైదరాబాద్ కు వెళ్ళిపోయారు. ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరుల హెచ్చరికల వల్ల.. పార్టీ పెద్దలను సైతం నొప్పించడం ఇష్టంలేక మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల నియోజకవర్గానికి రావడం లేదు. తన నియోజకవర్గ అభివృద్ధి ఆగకుండా చూసుకుంటున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరులు మంత్రిని మాత్రం నియోజకవర్గంలో అడుగుపెట్టనిచ్చేది లేదని భీష్మించుకున్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహా ముగ్గురు మంత్రులు జిల్లా ఇన్చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించి.. మంచిర్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి సహా, ముగ్గురు మంత్రులు తన సొంత జిల్లాకు వచ్చినప్పటికీ ఈ కార్యక్రమానికి సైతం మంత్రి వివేక్ హాజరుకాలేదు. ఇదే సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అటూ మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రుల పర్యటన ఉంటే వివేక్ వెంకటస్వామి మాత్రం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించడం అంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే మరో మంత్రి వర్గ విస్తరణలో ప్రేమ్ సాగర్ రావ్ కు అధిష్టానం అవకాశం కల్పిస్తుందా...? మరి రానున్న రోజుల్లో మంత్రిగా వివేక్ ఎప్పుడైనా మంచిర్యాల నియోజకవర్గంలో అడుగు పెడతారా.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారా..? అంటే మరికొద్ది రోజులు వేచి చూడాలి. ఈ విషయం ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

-మొదటిపేజీ తరువాయి

నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

నియమించిన నేపథ్యంలో అమిత్‌షాకు సీఎం థాంక్స్ చెప్పారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటున్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్

-మొదటిపేజీ తరువాయి

పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ (%ఎజఖ%)లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా ఈ రోజు బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

## స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రాజాసింగ్

**అదిలాబాద్ :** బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు జాతీయ మీడియాలోనూ మారుమోగుతుంటాయి. ఇక అంతర్జాతీయ టెర్రరిస్టుల నుండి కూడా బెదిరింపులు వస్తున్నాయని రాజాసింగ్ పలుమార్లు చెప్పడం ఆయన ఇమేజ్‌కు నిదర్శనం. అలాంటి రాజాసింగ్ రాజకీయ భవిష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఇటీవలే రాజాసింగ్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు. ఈ క్రమంలో రాజాసింగ్ రాజకీయ అడుగులు ఎటువైపు అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అయితే రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే ఏదో పార్టీలో చేరకతప్పదు. రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గంలో పట్టున్న నేత. బీజేపీ నుంచి ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇది పార్టీ గుర్తింపుతో కాకుండా, నియోజకవర్గంలో ఆయనకున్న సొంత బలంగానే చూడాలి. రాజాసింగ్ 2009లో టీడీపీ నుండి జీహెచ్‌ఎంసీలోని మంగళ్‌హాట్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 వరకు అదే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ఇలా పార్టీ ఏది మారినా తన హిందుత్వ సిద్ధాంతాలను మాత్రం వదులుకోలేదు. ఇదే రాజాసింగ్ బలంగా చెప్పవచ్చు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో చేరేది లేదని ఇప్పటికే రాజాసింగ్ తేల్చి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఇక బీజేపీలో ఉన్న అంతర్గత గొడవల కారణంగానే బయటకు వచ్చారు. ఇక మిగిలిన చిన్న పార్టీలు వామపక్షాలు, ఎం.ఐ.ఎంలు మాత్రమే. ఈ రెండు పార్టీలు తన హిందుత్వ సిద్ధాంతాలకు ప్రధాన శత్రువులు, కాబట్టి ఆ పార్టీలలో చేరే అవకాశమే లేదు. ఈ క్రమంలో రాజాసింగ్‌కు పార్టీల గుర్తింపు కాకుండా హిందుత్వవాదిగా మంచి గుర్తింపు ఉంది. తన సొంత బలంతో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కూడా గెలిచే అవకాశాలు లేకపోలేదు. ఇది రాజాసింగ్‌కు ఉన్న మొదటి ఆప్షన్.ఏ పార్టీలో చేరకుండా సొంత పార్టీ పెట్టడం. అయితే ఇది చాలా కష్టమైన పని. ఒక రాజకీయ పార్టీని పెట్టి దాన్ని నడపడం అనేది చాలా కష్టమైన విషయం. పార్టీ పెట్టాలంటే బలమైన సిద్ధాంతం, రాజకీయ వ్యూహం, రాష్ట్ర రాజకీయాల్లో నాయకత్వ శూన్యత, భారీగా నిధులు సేకరించడం, పటిష్టమైన క్యాడర్‌ను తయారు చేసుకోవడం – ఇవి ప్రస్తుత రాజకీయాల్లో సాధ్యమైన పనులు కావు. హిందుత్వ ఎజెండాతో పార్టీ పెట్టాలనుకున్నా, రాష్ట్రంలో ఇప్పటికే బీజేపీ ఆ స్థానంలో ఉండనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో చిన్న పార్టీలు మనుగడ సాధించే పరిస్థితుల్లో లేవు. ఇది రెండో ఆప్షన్‌గా తీసుకోవాలనుకున్నా రాజాసింగ్ వంటి నేతకు చాలా కష్టమైన లక్ష్యంగా చెప్పుకోవచ్చు.బీజేపీలాగా హిందుత్వ సిద్ధాంతంతో నడుస్తున్న శివసేన వంటి జాతీయ పార్టీలో చేరడం మూడో ఆప్షన్. మహారాష్ట్ర పార్టీ అయినప్పటికీ హిందుత్వ వాదంతో ఉండి, బీజేపీకి దూరంగా ఉన్న పార్టీ కావడం వల్ల రాజాసింగ్ ఈ ఆప్షన్‌ను ఎంచుకునే అవకాశం లేకపోలేదు. తెలంగాణలో ఈ పార్టీ లేనప్పటికీ హిందుత్వ వాదంతో హైదరాబాద్ వంటి నగరంలో శివసేనను బలోపేతం చేసే అవకాశం లేకపోలేదు. మహారాష్ట్రలో కూడా ముంబైలోనే శివసేన పార్టీ బలంగా ఉన్న చరిత్ర ఉంది. ఆ తర్వాత క్రమక్రమంగా మహారాష్ట్ర అంతటా వ్యాపించి బలమైన పార్టీగా శివసేన రూపొందింది. ఈ పార్టీలో చేరడం ద్వారా రాజాసింగ్ తన హిందుత్వ భావజాలాన్ని దేశవ్యాప్తంగా వినిపించే అవకాశం లేకపోలేదు. రాజాసింగ్ వంటి నేతలు వస్తే శివసేన పార్టీ తెలంగాణ అధ్యక్షుడు అయ్యే అవకాశం లేకపోలేదు.అసంతృప్తితో రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేయడం, దాన్ని పార్టీ ఆమోదించడం చకాచకా జరిగిపోయాయి. అయితే గతంలోనూ రాజాసింగ్ పార్టీ లైన్ దాటి చేసిన పరుష వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ ఆయన్ను సస్పెండ్ చేసింది. గత శాసనసభ ఎన్నికల ముందే తిరిగి పార్టీలోకి తీసుకుని గోషామహల్ టికెట్‌ను బీజేపీ రాజాసింగ్‌కు ఇచ్చింది. ఆ ఎన్నికల్లో రాజాసింగ్ గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. తిరిగి ఇదే కథ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతం కావచ్చు. తిరిగి బీజేపీలోనే ఎన్నికల ముందు చేరి గోషామహల్ నుండి పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే గోషామహల్‌లో రాజాసింగ్‌ను మించి బలమైన అభ్యర్థి బీజేపీకి దొరికే అవకాశం లేదనే చెప్పాలి. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదన్న రాజకీయ నానుడి రాజాసింగ్ విషయంలో జరిగవచ్చు.రాజాసింగ్‌కు ఉన్న ఈ నాలుగు ఆప్షన్లలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టి ఆయన గోషామహల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. తన సైద్ధాంతిక బలం, ఎమ్మెల్యేగా తనకున్న ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుని గోషామహల్‌లో బలమైన నేతగా ఉండటాన్నే రాజాసింగ్ తన ఆప్షన్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. లేదనుకుంటే సైద్ధాంతిక సామీప్యత ఉన్న శివసేన పార్టీలో చేరి గోషామహల్‌లో ఆ పార్టీ గుర్తు మీద పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. అంతేకాకుండా బీజేపీకి పోటీగా హిందుత్వ ఎజెండాను తీసుకెళ్లే శివసేనకు తెలంగాణలో రాజాసింగే నాయకత్వం వహించే అవకాశం ఉంటుంది. ఇక మిగిలిన రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ అమలు చేసే అవకాశాలు చాలా తక్కువ. పార్టీ పెట్టి నడిపించడం అంత తేలిక కాదు. అదే రీతిలో బీజేపీ నుండి విభేదించి మళ్లీ ఆ పార్టీలో చేరే అవకాశాలు తక్కువ. అయితే ఇంతకు ముందు చెప్పినట్లు రాజకీయాల్లో చివరి రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ తీసుకోరని మాత్రం చెప్పలేం. కానీ ఆ అవకాశాలు ప్రస్తుత పరిస్థితిని బట్టి తక్కువనే చెప్పాలి.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో క్యాలిగ్రపి పై రెండ్రోజుల కార్యక్రమం




**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 15:**
ద్రావిడ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో క్యాలిగ్రఫీపై ( విద్యార్థులు తమ చేతి వ్రాతపై పట్టు సాధించడానికి) గుంటూరు తదితర ప్రాంతాలనుంచి రామ్మోహన్ రావు,వారి బృందంచేత కార్యశాలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు కూడా ఆకర్షణీయమైన వ్రాతలు రాయాలి అనే దృఢ సంకల్పంతో గుంటూరు ప్రాంతానికి సంబంధించిన 11మంది ప్రభుత్వ పాఠశాలల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు తమ సొంత ఖర్చులతో వచ్చి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం. దొరస్వామి మాట్లాడుతూ చేతి వ్రాత అనేది మనిషి యొక్క వ్యక్తిత్వ ప్రతిబింబమని తెలియజేశారు. నిష్ణాతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ రెండ్రోజుల కార్యశాలలో విద్యార్థులు చాలా చురుక్కుగా పాల్గొని తమ చేతి వ్రాతలను చాలా అందంగా మెరుగు పరుచుకున్నారని తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సుదీర్ఘ ప్రయాణం చేసి Lucida అనే ఫాంట్‌లో 81 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన బృందాన్ని అభినం దించారు. ఈ కార్యశాలలో 12 మంది విద్యార్థుల చేతి వ్రాతలు అత్యుత్తమ మైనదిగా గుర్తించారు. మొదట బహు మతిగా విద్యార్థిని హేమలత రెండవ బహుమతిగా ఈశ్వర్చంద్‌ను గుర్తించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యాత్మక పీఠాధిపతి ఆచార్య. కె. శ్యామల, స్కూల్ డీన్ శివకుమార్, ఆంగ్ల విభాగ శాఖ అధ్యక్షుడు ప్రో. రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.హరి క్రిష్ణ కార్యనిర్వాహకులు డా.మురళి క్రిష్ణ,డా. వరదరాజులు ,అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిగిన బంగారం ధరలు?

బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు



మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. జూలై 15, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,890 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,560గా ఉంది. జూలై 14, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,880గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.99,890గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.92,550గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.91,560గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,890 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,560 లుగా ఉంది. ఇక వెండి కొనుగోలు చేసే వారికి మాత్రం గుడ్ న్యూస్ అని చెప్పాలి. నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.124,900గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. కిలో వెండి ధర రూ.124,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.124,900లుగా ఉంది.

## డయాబెటిక్ ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో రాయితీతో కూడిన వైద్య సేవలు




**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 15:**
కుప్పం పి .ఇ.ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి డయాబెటిక్, ఎండోక్రైనాలజీ విభాగం వైద్యులు డాక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో15 నుండి 31వ తేదీ వరకు రాయితీతో కూడిన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది. ఈ సందర్భంగా చెక్కర వ్యాధి, గర్భధారణ మధుమేహం, థైరాయిడ్ సమస్యలు లిపిడ్ /కొలెస్ట్రాల్ సమస్యలు, ఇన్సులిన్ పంపు, అస్టియోపోరోసిస్, కాల్షియం రుగ్మత, రక్తపోటు, పిట్యూటరీ, అడ్రినల్ రుగ్మతలు, ఇతర హార్మోన్ సమస్యలకు 20%రాయితీతో వైద్య సేవలు అందిస్తు న్నట్లు పై సమస్యలతో బాధపడువారు. పి.ఇ.ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి దయాబె టిక్ విభాగములో వైద్య సేవలు పొంద వచ్చునని మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రమణ్య ఎన్ కె.తెలియజేశారు. విరిన్న వివరాలకు 9100773477 నెంబర్ నందు సంప్రదించగలరని ఈ యొక్క గొప్ప అవకాశాన్ని యావన్మంది ప్రజానీకం వినియోగించు కోగలరని తెలియజేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకలల రూపం
# "భవిష్యత్తు పరిశ్రామికవేత్తలుగామార్చడమే లక్ష్యం".







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 15:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకలల రూపం "భవిష్యత్తు పరి శ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ".ఇందులో భాగంగా "కడా" ఆధ్వర్యంలో చేపట్టిన ఎంట్రప్రెన్యూర్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని" కుప్పం డెవలప్మెంట్ అథారిటీ "కార్యాలయం లోప్రారంభిం చినాము. కుప్పం ప్రాంతంలో అభివృద్ధి కార్యక్ర మాలతో పాటు కుప్పం ప్రాంతంలో యువత,మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎది గేందుకు అనేక కార్యక్రమాలకు నాంధి పలికారు. కొత్త కొత్త వ్యక్తులతో కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలని ఆయన ఆలోచన. అందుకు అనుగుణంగా రాష్ట్రం మొత్తం కదులుతోంది.అంత కంటే వేగంగా కుప్పం నుండి "ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం శుభ పరిణామం".విజన్-2047 భాగంగా "ఒక కుటుంబం ఒక పరిశ్రామికవేత్త"నినా దాన్ని తీసుకొచ్చారు. దూర దృష్టిగల ఒక విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం భవిష్యత్తు తరాలకు వెలుగు నింపనుంది. అందివచ్చిన అవకాశాలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు అందిపుచ్చుకోవాలి.ఈ కార్యక్ర మంలో కడా పిడి వికాస్ మరమ్మత్, ఏపీ ఎస్ఆర్టీసీవైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు,రాజకుమార్, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌తో నాలుగో టెస్టు.. ఇంగ్లండ్ జట్టు ప్రకటన!
## 8 ఏళ్ల తర్వాత స్టార్ ప్లేయర్ రీఎంట్రీ

స్పోర్ట్స్

టీమిండియాతో నాలుగో టెస్టుకు 14 మంది సభ్యులతో కూడిన తమ జట్టును ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు మంగళవారం ప్రకటించింది. ఎనిమిదేళ్ల తర్వాత ఇంగ్లండ్ టెస్టు జట్టులోకి ఎడమచేతి వాటం స్పిన్నర్ లియామ్ డాసన్ పునరాగమనం చేశాడు. లార్డ్స్ టెస్టులో గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్‌ను ఇంగ్లండ్ సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ విషయాన్ని ఈసీబీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మూడో టెస్టులో బషీర్ చేతి వేలికి గాయం కావడంతో మిగిలిన రెండు టెస్టులకు బషీర్ దూరమయ్యాడు. డాసన్ చివరగా 2017లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ తరపున టెస్టు మ్యాచ్ ఆడాడు. డొమాస్టిక్ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో డాసన్‌కు సెలక్టర్లు పిలుపునిచ్చారు. అతడికి బ్యాట్‌తో రాణించే సత్తా కూడా ఉంది. దీంతో తుది జట్టులో అతడికి చోటు దక్కడం దాదాపు ఖాయమన్పిస్తోంది. ఇక తొలి మూడు టెస్టులో విఫలమైన ఓపెనర్ జాక్ క్రాలీకి సెలక్టర్లు మరో అవకాశమిచ్చారు. అదేవిధంగా ఇంగ్లండ్ టెస్టు జట్టులో భాగంగా ఉన్న జేమీ ఓవర్టన్, సామ్ కుక్, తిరిగి కౌంటీ క్రికెట్‌లోకి ఆడేందుకు వారిని ఈసీబీ రిలీజ్ చేసింది. భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు మాంచెస్టర్ వేదికగా జూలై 23 నుంచి



ప్రారంభం కానుంది.

**లార్డ్స్‌లో హార్ట్ బ్రేకింగ్..**
ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత్ పోరాడి ఓడిపోయింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా 22 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. 193 పరుగుల లక్ష్యఛేదనలో 170 రన్స్‌కు గిల్ సేన ఆలౌటైంది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (181 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 61 నాటౌట్) వీరోచిత పోరాటం కనబరిచినప్పటికి జట్టును గెలిపించలేకపోయాడు.
ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బెన్ స్టోక్స్ తలా మూడు వికెట్లు పడగొట్టగా.. కార్స్ రెండు, క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది.

**నాలుగో టెస్టుకు ఇంగ్లండ్ జట్టు**
బెన్ స్టోక్స్ (దర్హామ్) - కెప్టెన్, జోఫ్రా ఆర్చర్ (సస్సెక్స్), గస్ అట్కిన్సన్ (సర్రే), జాకబ్ బెథెల్ (వార్విక్‌షైర్), హ్యారీ బ్రూక్ (యార్క్‌షైర్), బ్రైడాన్ కార్స్ (దర్హామ్), జాక్ క్రాలే (కెంట్), లియామ్ డాసన్ (హాంప్‌షైర్), బెన్ డకెట్ (నాటింగ్ హామ్‌షైర్), ఓలీ పోప్ (సర్రే), జో రూట్ (యార్క్‌షైర్), జేమీ స్మిత్ (సర్రే), జోష్ టంగ్ (నాటింగ్‌హామ్‌షైర్), క్రిస్ వోక్స్ (వార్విక్‌షైర్)

## డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టిక టాప్‌లో ఆస్ట్రేలియా.. మరి టీమిండియా?



లార్డ్స్ టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ సంచలన విజయం, జమైకాలో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా చిత్తు చేయడంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో 24 గంటల వ్యవధిలో రెండు టెస్టు మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులను అలరించాయి. లార్డ్స్ వేదికగా ఉత్కంఠభరితంగా సాగిన మూడో టెస్టులో భారత్‌పై 22 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించగా.. జమైకాలో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్‌ను 176 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు చేసింది. 204 పరుగుల లక్ష్యచేధనలో ఆసీస్ బౌలర్ల ధాటికి విండీస్ కేవలం 29 పరుగులకే కుప్పకూలింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోర్ చేసిన జట్టుగా విండీస్ రికార్డులకెక్కింది. మరోవైపు భారత్ మాత్రం ఆఖరి వరకు పోరాడి ఓటమి పాలైంది. ఈ రెండు ఫలితాలతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో మార్పులు చోటు చేసుకున్నాయి.

**టాప్‌లో ఆసీస్..**
ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో ఆస్ట్రేలియా 100 విజయ శాతం, 36 పాయింట్లతో డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అదేవిధంగా లార్డ్స్ టెస్టులో ఓటమి భారత జట్టుపై గట్టిప్రభావాన్ని చూపింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో టీమిండియా(33.33 విజయ శాతం) నాలుగో స్థానానికి పడిపోయింది. అయితే ఈ టెస్టుకు ముందు 50 శాతంతో నాలుగో స్థానంలో ఉన్న ఇంగ్లండ్.. ఇప్పుడు 66.67 విజయశాతంతో భారత్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానానికి దూసుకెళ్లింది. శ్రీలంకతో సమానంగా విజయం శాతం ఉన్నప్పటికి పాయింట్ల పరంగా ఇంగ్లండ్ ముందుంజలో ఉండడంతో రెండో స్థానానికి చేరుకుంది. మూడో స్థానంలో శ్రీలంక కొనసాగుతోంది. ప్రస్తుతం ఇంగ్లండ్ ఖాతాలో 24 పాయింట్లు ఉండగా.. శ్రీలంక వద్ద 16 పాయింట్లు ఉన్నాయి.

## క్రికెటర్ యశ్ దయాల్‌ను అరెస్టు చేయకండి. స్టే ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు

ప్రయాగ్‌రాజ్: క్రికెటర్ యశ్ దయాల్‌కు ఊరట లభించింది. అతన్ని అరెస్టు చేయవద్దు అని అలహాబాద్ హైకోర్టు స్టే ఇచ్చింది. ఓ మహిళను లైంగికంగా వేధించినట్లు ఆ ఐపీఎల్ క్రికెటర్‌పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున యశ్ దయాల్ ఆడుతున్నాడు. తదుపరి విచారణ వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ విషయాన్ని అతని తరపు న్యాయవాది గౌరవ్ త్రిపాఠి పేర్కొన్నారు. జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ క్రికెటర్ దయాల్ పిటీషన్ దాఖలు చేశాడు. 27 ఏళ్ల క్రికెటర్‌పై జూలై ఆరో తేదీన పిటీషన్ నమోదు అయ్యింది. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 69 (మోసపూరితంగా, లైంగికంగా వేధించడం) కింద కేసు బుక్ చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ మహిళను శృంగారపరంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఇద్దరూ అయిదేళ్ల క్రితం కలుసుకున్నారు. కానీ దయాల్ ప్రతిసారి పెళ్లిని వాయిదా వేస్తూ వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రికెటర్ మరో అమ్మాయితో తిరుగుతున్నట్లు సదరు మహిళ ఫిర్యాదులో వెల్లడించింది. ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవియన్స్ పోర్టల్‌కు జూన్ 21వ తేదీన ఆమె ఫిర్యాదు అందింది.



Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143